


# తండ్రీ! నిన్ను దలంచి...



రసరాజు

దయానిధి రిక్షా దిగి తూలుతూ ఇంట్లో కొచ్చాడు.

ఈమధ్య కొడుకు అలా తాగిరావటంతో అతనిలో ప్రశాంతత కరవై పోయింది.

చెప్పి చూశాడు. ఫలితం లేకపోయింది...

ఆరేళ్ల క్రితమే దయానిధి నాల్గువేల రూపాయల జీతానికి ఓ కంపెనీలో ప్రవేశించాడు. ఆ జీతం ఇప్పుడు అరువేలు దాటింది. ప్రతి సంవత్సరం బోనస్ వస్తుంది. మధ్య మధ్య ఓవర్ టైం తాలుకు సొమ్ము కూడ అతని జేబులో పడుతుంది. ఆదాయం కాస్త పెరగటంతో అలవాట్లు కూడ ఆ వెనకాలే అనుసరించాయి.

"ఏరా... గుణవతీ రూపవతీ అయిన పెళ్లాం వచ్చింది. ఇద్దరు పిల్లలు పుట్టారు. రేపటి రోజంటూ ఆలోచన లేకపోతే ఆదుకొనే వాళ్లెవరూ ఉండరు. అంతా చీకటే. అయినా తండ్రి అంటూ నేనొకణ్ని ఇంట్లో ఉండగా ఈ పనులేమిట్రా? ఇంటా వంటా లేవు..." అంటూ ధర్మారావు జామచెట్టు కింద కూర్చొని చిలక్కి చెప్పినట్టు చెప్పాడు.

"పొరపాటే నాన్నగారూ. ఏదో తప్పని సరైంది. మళ్లీ దాని జోలికి పోను" అన్నాడు దయానిధి తలదించుకొని.

ఆ రోజు గడిచిపోయింది.

మళ్లీ నాలుగు రోజులకు అదే పరిస్థితి. కొడుక్కి అప్పుడూ హితబోధ చేశాడు ధర్మారావు.

దయానిధి అప్పుడూ అలాగే అన్నాడు. ధర్మారావుకి ఏం చేయాలో తోచలేదు. కొడుకి భవిష్యత్తు గురించి ఎన్నో కలలు కన్నాడు తను. పెద్ద కుర్చీలో కూర్చోపెట్టాలనుకున్నాడు కాని, చిన్న కుర్చీయే దొరికింది. పోనీ దాన్నయినా కాపాడుకోగలడా అన్న బెంగ ఇప్పుడా తండ్రిలో బలంగా పాతుకుపోయింది. ఒక్కగా నొక్క కొడుకు. ఎప్పుడూ పల్లెత్తు మాట అని ఎరగడు.

ఒక వేళ అన్నా-ఆ రాత్రి తన కంటి మీదికి కనుకొచ్చి వాలేదే కాదు. ఇప్పుడూ మందలించలేకపోతున్నాడు.

"అమ్మా... బాబూ" అంటూ చెపుతుంటే కొడుక్కి తలకెక్కటం లేదు. ఈ ఆలోచనల మధ్య ధర్మారావు మునుపటి కంటె మరీ నీరసించిపోయాడు. ఆ నీరసం, అతన్ని చివరికి ముగింపు దశలోకి తీసుకెళ్లిపోయింది.

ఆ రోజు ఉదయం నుంచి ధర్మారావు ముక్కుతూ మూలుగుతున్నాడు. స్తిమితం లేక మంచం మీద అటూ ఇటూ దొర్లుతూ ఏదో బాధలో కూరుకుపోతున్నాడు. వైద్యసహాయం లభించినా డాక్టర్లు "ఎంతకు అంతే" అని తేల్చి చెప్పేశారు.

"నాన్నా..." అన్నాడు తండ్రి ముఖంలోకి ముఖం పెట్టి.

ధర్మారావు కొడుకు వైపు చూశాడు.

కొడుకు నోట్లోంచి సారా వాసన వస్తూనే ఉంది. అయినా ఆ పెద్దాయన అంత పసికట్టే పరిస్థితిలో లేడు. పసికట్టినా ఆ వాసనకు తను కూడ ఎప్పుడో అలవాటు పడిపోయాడు.

ఎదురుగా ఉన్న కోడల్ని చూశాడు-బంగారపు బొమ్మలా ఉంది పల్లవి. ఆ పక్కనే మనవలిద్దరూ ముత్యాల్లా ఉన్నారు.

మళ్లీ కొడుకు వేపు చూశాడు-శాపగ్రస్తచంద్రబింబలా కనిపించాడు. ధర్మారావు ఏదో చెప్పటానికి గొంతు విప్పాడు.

దయానిధి తండ్రికి మరింత దగ్గరగా వచ్చాడు.

అలాగే కోడలూ దగ్గరి కొచ్చింది.

"దయా! ఓ మాటివ్వాలా నువు..." ధర్మారావు కూడదీసుకొని అన్నాడా మాట. ఆ మాట నూతి లోంచి వచ్చినట్లుంది.

ఏమిటన్నట్లు చూశాడు దయానిధి తండ్రి ముఖంలోకి.

మళ్లీ అదే అన్నాడు ధర్మారావు-అంత కష్టంగానూ...

"చెప్పండి నాన్నగారూ..."

నోరు తడి చేసుకొనే ప్రయత్నంలో ధర్మారావు కాసే పాగాడు.

తండ్రి చివరిసారిగా అడిగేది సారా గురించే అని దయానిధి ఊహించాడు. అయితే తనేం చెప్పాలి? ఇదీ ఆలోచించాడు దయానిధి.

తీరా మాటిచ్చాక మందు మానేయగలనా? తన మీద తనకే నమ్మకం తెగిపోతున్న జాడలు ఒక పక్క

ఏదైతే అది అవుతుంది. ముందు తండ్రికి మాటిచ్చేద్దాం-దయానిధి నిశ్చయించు కొన్నాడు. "అలాగే నాన్న గారూ!" అన్నాడు.

ధర్మారావు కొడుకు తలపై చేయి వేసి "నిన్ను తాగుడు

మానేమయని అడుగుతాననుకొన్నావా?" అన్నాడు, ఎంతో నిదానంగా.

దయానిధి నీళ్లు నమిలాడు.

"అది నీ ఇష్టం..."

దయానిధితో పాటు-అక్కడున్న అతని భార్య కూడ ఆ మాటకు నివ్వెర పోయింది. ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు.

ఊహించిందొకటి... ఊడిపడిందొకటి.

ధర్మారావు చిన్న చెక్క బరిణె కొడుకు చేతిలో పెడుతూ, "చూడు బాబూ, నువ్వెప్పుడైనా ఇల్లు కట్టుకోవటానికి శంకుస్థాపన చేస్తావే... దానికి ముందు రోజే ఈ బరిణె తెరవాలి. అంతవరకు దీన్ని నువ్వెట్టి పరిస్థితుల్లోనూ కన్నెత్తి చూస్తే నా మీద ఒట్టే. దానికి కట్టుబడి ఉంటానంటే చేతిలో చెయ్యి వెయ్యి..." అన్నాడు, ధర్మారావు కళ్లు తుడుచుకుంటూ.

దయానిధి "ఏమిటి నాన్నగారూ..." అన్నాడు ఆర్ద్రంగా.

"అదేమిటో చెప్పేస్తే నా ఆశయానికి తూట్లు పడవూ? ఏదీ చేతిలో చెయ్యి వెయ్యి..." ధర్మారావు తన చేతిని మరింత ముందుకు జరిపాడు.

దయానిధి మరో ఆలోచన లేకుండా తండ్రి చేతిలో చెయ్యి వేశాడు.

"చాలు... తండ్రి ఋణం తీర్చుకున్నట్లే... బరిణె అంత వరకు ముట్టుకోవని నీ మీద నాకు నమ్మకముంది... ఏదో పాదలవాటు నిన్నిలా చేసింది కాని... మీ అమ్మకున్నంత నిగ్రహం, నీతి, నిజాయితీ నీలో ఉన్నాయిరా..." అంటూ మరింతగా ఆయాసపడుతూ మంచం మీదే రెండో పక్కకి ఒత్తిగిల్లాడు ధర్మారావు.

తండ్రి చిత్రపటం చూస్తున్నప్పుడల్లా దయానిధికి తానొక అపరాధినన్న భావం కలుగుతోంది. తన కారణం గానే ఆయన శాశ్వతంగా ఈ లోకాన్ని విడిచిపోయాడన్న బాధ నుండి దోషిగా తను తప్పించుకోలేకపోతున్నాడు.

మధ్య మధ్య ఆ బరిణె గురించి ఆలోచన, తనలో తీవ్రతర మవుతూ వస్తోంది.

అందులో ఏముంది? అంత రహస్యంగా దాన్ని శంకుస్థాపన వరకు ఎందుకు భద్రపరచమన్నాడు?

తనకు తెలీని తండ్రి తాలుకు ఆస్తులంటూ ఏవీ లేవు. ఆ బరిణెలో బంగారపు కణికలుంటాయని భావిస్తే అది అర్థం లేని ఆశే అవుతుంది. మరేమిటి?

ఒకటి-రెండు సార్లు బీరువాలో ఉన్న ఆ బరిణె దగ్గిరి కెళ్లాడు, ఆ రహస్యమేమిటో ఛేదిద్దామని.

బీరువాపై గోడ మీదున్న తండ్రి చిత్రపటం సిగ్గుపడుతున్నట్లుగా కనిపించింది.

మరోసారి...

"నిప్పు లాంటి వంశాన్ని ఇలా నిలువునా చీరేస్తావనుకోలేదు!" మాట తప్పి అన్నట్లుగా ఆ ఫోటోలో తండ్రి కనిపించాడు.

దానితో ఇక ఆ ప్రయత్నాలన్నిటినీ దయానిధి తుంగలో తొక్కేశాడు.

ఇక చేయవలసిందొక్కటే!...

శంకుస్థాపన దిశగా ఆలోచించాలనుకొన్నాడు.

అప్పుడే బరిణెలో ఉన్న రహస్యం బయటపడుతుంది.

ఓ పక్క కాలంతో కదులుతూనే అదేమిటో తెలిసికోవాలను కొన్నాడు.

దాని కోసమైనా ఇల్లు కట్టాలి. ఇల్లు కట్టాలంటే డబ్బు కూడబెట్టాలి. కూడబెట్టాలంటే తాగటం క్రమక్రమంగా మానేయాలి.

ఆ పట్టుదలతో ఉంటే ఈ రోజు కాకపోయినా మరో పదేళ్లకైనా చిన్నదో పెద్దదో ఇల్లు కట్టుకోవటం ఖాయం.

ముందు తన నడతను మార్చుకోవాలి.

దయానిధి ఆ రాత్రంతా ఒకటికి రెండు సార్లు పరిపరి విధాలుగా ఆలోచించాడు.

ఈ 'మందు' మానటానికి మరేదో 'మందు'ను ఆశ్రయించాలను కొన్నాడు. తన మిత్రుడెవరో అలా చక్కబడ్డ దాఖలాలు తన ముందే ఉన్నాయి. ఆ మిత్రుణ్ని సంప్రదించాడు.

"నేనున్నా! పద..." అన్నాడు ఆమిత్రుడు.

రైల్వే గేటు దగ్గరున్న డా॥ ఆనంద్ ముందు నిలబడ్డాడు దయానిధి.

"ముందు నీకు నువ్వు తాగుడు మానాలని బలమైన నిర్ణయం తీసుకోవాలి. ఆ తరువాతే మా మందులూ, కౌన్సిలింగ్. ఏమంటావ్?" అన్నాడు డాక్టర్.

దయానిధి "బలమైన నిర్ణయమే సార్..." అన్నాడు.

డాక్టర్ కొన్ని వైద్యపరీక్షలు చేయించాడు. పది రోజులు తన హాస్పిటల్‌లోనే ఉంచుకొని అవసరమైన రీతిలో చికిత్స చేశాడు.

రెణ్నెల్లు గడిచాయి. దయానిధిలో కొంత మార్పు చోటు చేసుకుంది.

మరి కొంత కాలం నడిచింది. దయానిధి మామూలు మనిషిగా కనిపించాడు.

అతని భార్యలో ఏదో కొత్త వెలుగు కనిపించింది.

కాపురం మీద వాలిన కాకి ఎగిరిపోయింది.

దయానిధి పదీ, పరకా తీసుకొచ్చి పల్లవి చేతిలో పెడుతున్నాడు.

ఆమె కూడ ఇంట్లోనే ఉండి చేయతగ్గ పనులేవో చేసుకొంటూ నాలుగు రాళ్లు కూడబెట్టటం మొదలుపెట్టింది.

రాత్రి పక్క మీద పడుకుంటే గుప్పుమనే వాసనను ఆమె ఎదుర్కోవటం లేదిప్పుడు.

అప్పుడప్పుడూ భర్త తనను చెయ్యి చేసుకునే అలవాటు కూడ తగ్గిపోయింది.

పిల్లల్లో కూడ ఏదో నిండుతనం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

అధికారుల నుంచి అప్పుడప్పుడు వచ్చే బెదిరింపులు సన్నగిల్లాయి.

**ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధం-**
**ఎ.వి.కె.ఎఫ్. (అమెరికా) కలిసి నిర్వహించిన దీపావళి కథల పోటీలో**
**సాధారణప్రచురణకు స్వీకరించిన కథ**

పల్లవి పూజ గది లోంచి వస్తూ వస్తూ మామగారి ఫోటో కింద ఓ పుష్పం వుంచి నమస్కరిస్తోంది ఈ మధ్య.

ఈ క్రమంలో దయానిధికి ఆత్మను పెనవేసుకున్న స్నేహితు రాలిలా కనిపించింది పల్లవి.

పిల్లలు చిరునవ్వులు చిందిస్తూ కొత్త లోకాన్ని సృష్టిస్తున్నారు.

ఊహించని పరిణామం ఇది!

బ్యాంకు ఖాతాలో తృప్తినిచ్చే రీతిలో, కొద్దో గొప్పో, నెలనెలా పెరగటం ఆత్మవిశ్వాసాన్ని మరింత అందలం ఎక్కించింది.

"నడవాలే కాని గమ్యం మన చేతిలో ఉంటుందిరా..." అనే పద్యం చదివితే ఆ తల్లి కరుణిస్తుంది కాని జులాయిలా తిరిగే వాణ్ని చూడదు..." అనేవాడు ఎప్పుడూ తండ్రి.

తండ్రి దగ్గరే చదువుకొన్నాడు.

కాలం పది సంవత్సరాల్ని వెనక్కి నెట్టేసింది.

రేపు ఉదయమే శంకుస్థాపన.

ఆ కార్యక్రమానికి కావలసిన సామగ్రి అంతా దయానిధి సిద్ధం చేసుకున్నాడు.

కష్టపడి పొదుపు చేసుకున్న డబ్బుకు, బ్యాంకు నుండి తీసుకున్న అప్పు కలిపాడు.

తండ్రి ఆశయం నెరవేరబోతోంది.

బీరువా దగ్గరికి నడిచాడు. అందులో తండ్రి తాలూకు ఆస్తి ఏదో బరిణెలో ఉంది. ఇన్నాళ్లుగా నిక్షిప్తంగా ఉన్న ఆ నిధిని పిత్రార్జితం గా తను తీసుకోబోతున్నాడు.

తండ్రి చిత్రపటానికి రెండు చేతులూ జోడించాడు. "నాన్నా! నీకు మాటిచ్చినట్లు ఆ బరిణెను ఈ రోజే తెరుస్తున్నాను ఆశీర్వదించు..." దయానిధి మనసులో అనుకున్నాడు.

పల్లవి, పసుపుకుంకుమలు తీసుకొచ్చి ఆ బరిణెపై చల్లింది దయానిధి ఆమె వంక నవ్వుతూ చూశాడు.

# చీకటిలో స్పర్శ!

సిరివెన్నెల సినిమాలో ఒక వేణుగాయకుడు నాయకుడు. అయితే అతడు గ్రుడ్డివాడు, దృశ్యజ్ఞానమంతా అతనికి తన భావనతోనే సిద్ధిస్తుంది. చిత్రదర్శకుడు విశ్వనాథ్ చిత్రనిర్మాణంలో అద్భుతమైన ఉత్తరభారతనిర్మాణాల మధ్య కథను నడిపిస్తాడు. ఒకానొక సందర్భంలో సూర్యోదయభావన అతనికి కలిగించేందుకు ఒకానొక పాత్ర ప్రయత్నిస్తుంది. అందుకని సూర్యోదయానుభవం కలిగించటం ఎలా? ఆమె ఆ అనుభవం కలిగించటం కోసం స్పర్శేంద్రియాన్ని ఆధారంగా వాడుకుంటుంది. సూర్యబింబాన్ని తన ముఖమండల స్పర్శ ద్వారా ఇలాగే వెచ్చదనాన్ని, ప్రాణలక్షణాన్ని తెలియజేస్తుంది. రసము (రుచి), వాసన, స్పర్శ-ఇవి ఎలాగూ తెలుస్తాయి. అయితే నయనం ఇచ్చే రూపానుభవము, శ్రవణం ఇచ్చే నాదానుభవము, ఆయా అవయవాలు లోపించినప్పుడు ఎలా తెలియజేయడం? ఈ సందర్భంలో స్పర్శ ఎక్కువగా దృశ్యసాక్షాత్కారానికి కారణం అవుతుందని తోస్తుంది. స్పర్శకు సంబంధించిన సూక్ష్మాతి సూక్ష్మస్పృహ ఉన్నప్పుడు, అది ఇతరేంద్రియాల అనుభవప్రపంచానికి దారి వేస్తుంది. చీకటిలో స్పర్శ, రూపాతీతమైన అనుభవ ప్రపంచానికి కొత్త దారులు వేస్తుంది. దంపతులు ఏకాంతంలో ఈ స్థితిని సిద్ధింపజేసుకోవటానికి చీకటిలోకి ప్రయాణిస్తారు. దృశ్యేంద్రియం తమ భావరహోమాధుర్యాన్ని బయటపెట్టుతుందని భయపడతారు.

పంచేంద్రియానుభవాల లో అత్యంతసన్నిహితమైనది స్పర్శ. ఇది దేహాన్ని ఆశ్రయించింది. ఇది జీవులను అత్యంత సన్నిహితులను చేస్తుంది. స్పర్శ కేవలం యాంత్రికం గాదు. మన మనస్సులలో ఉండే ప్రీతి నాశ్రయించి ఈ స్పర్శ ప్రీతిని, కష్టాన్ని కలిగిస్తుంది. మొత్తం కామశాస్త్రం స్పర్శ మీదనే ఆధారపడింది. మనస్సన్నికర్షకు దేహసన్నికర్ష ప్రధానమైన ఆధారం. తాకినప్పుడు శరీరంలోని ప్రతి కణమూ మేలుకొంటుంది. ప్రతిస్థానము భావస్పర్శను పొందుతుంది. కళాస్థానాల మేలుకొలుపు శరీరసముద్రంలో ప్రతిపన్ముఖ్య రాకాంత తిథివండలాలను పొంగెత్తిస్తుంది. దాంతో ప్రతిక్షణము వెన్నెలయే, పూర్ణిమయే. అందుకనియే కవులు చంద్రుణ్ని 'అమృతము గూడు కట్టిన దొర' అని సంబోధిస్తారు.

శృంగారరసానుభవంలో వెలుగు—వెన్నెల పూర్వరంజనకు ఎంత అవసరమో, తరువాతి ఘట్టంలో చీకటీ అంతే అవసరం. గీతగోవిందం ప్రారంభం ఇలా ఉన్నది.

**'నింగి నిండా మేఘాలు చిక్కగా అల్లుకున్నాది**
**తమాల వృక్షాలు అడవిని ఇంకా చీకట్లు పరుస్తున్నాయి**
**వీడేమో భయపడతాడు రాధా ఇంటికి చేర్చు**
**నందుని ఆదేశాన్ననుసరించి**
**చిక్కని అడవులను పొదలను దాటుతున్న**
**రాధామాధవుల రహస్యక్రీడలు**

---

"అన్నిటికీ మామయ్యగారే ఉన్నారు. బరిణె తెరవండి" అంది పల్లవి.

దయానిధి ఉత్కంఠతో బరిణె తెరిచాడు.

అందులో మూడు పొట్లాలు కనిపించాయి. వాటి మీద అంకెలున్నాయి.

మొదటి పొట్లం విప్పాడు. పచ్చని అక్షింతలు కనిపించాయి.

రెండో పొట్లం విప్పాడు. అందులో మడత పెట్టిన చిన్న కాగితం ఉంది.

దానిపై రెండు వైపులా ఏదో వ్రాసి ఉంది.

చదివాడు...

"బాబూ!

"ఈ అక్షతలు ఎలా ఉన్నా రేపు నువు శంకుస్థాపన సమయం లో తలపై చల్లుకో. అలాగే కోడలికీ, పిల్లలికీ, మూడో పొట్లం ఉంది చూశావా.... అందులో ఉన్నది శంకుస్థాపనలోకి కావాలి. చాలా మందికి దీని విషయం అంతగా గుర్తులో ఉండదు. కాని మన సంప్రదాయం ప్రకారం మిగతావాటితో పాటు దీన్నీ ఆ పునాదిలో వేయాలి. ఇది ఈ కాలంలో అంతగా అందుబాటులో ఉండదు. నీ కోసమే దీన్ని పిచ్చాడిలా దాచాను. పంతులుగారు శంకుస్థాపన వేళలో దీన్ని అడుగుతారు. ఇదే నీకు నేనిస్తున్న ఆస్తి. తీసుకో. నువు మారినందుకూ, మనిషైనందుకూ నా ఆశీస్సులు. హాయిగా ఆనందంగా శంకుస్థాపన నవ్వుతూ చేసుకో నాన్నా... ఆ సమయంలో నన్ను గుర్తు తెచ్చుకొని ఏ మాత్రం కంట తడిపెట్టకు అలా పెట్టనని ఏదీ మళ్లీ చేతిలో చెయ్యి వేయి. వేశావా! శుభం! ఉంటాను.

"ఇట్లు మీ నాన్న
"ధర్మారావు."

భర్త కళ్లల్లో ఉబికి ఉరుకుతున్న నీళ్లను చూసి, ఆ కాగితాన్ని తన చేతిలోకి తీసుకొంది పల్లవి. తనూ చదివింది. ఆమె హృదయం ఉద్విగ్నమైంది.

ఆ సమయంలో దయానిధి కంటె ఆమే ఎక్కువ కన్నీళ్లు ఖర్చు పెట్టింది.

మావగారు, దేవుడి పక్కనే నిలబడి ఆశీర్వదిస్తూ కనిపించారు.

ఆ రాత్రి దయానిధి సరిగా భోంచేయలేదు. మానసికంగా మరీ తడిసిపోయాడేమో, ఉండవలసిన స్థితిలో లేడు. ఏ బాధైనా ఈ రాత్రే మింగేయాలనుకొన్నాడు.

ఉదయం శంకుస్థాపన సమయంలో తండ్రి వ్రాసిన ప్రకారం నవ్వుతూ ఉండాలనుకున్నాడు.

రాత్రి పది...

పన్నెండు...

రెండు...

దయానిధి అలా ఆలోచిస్తూనే ఉన్నాడు.

ఆ బరిణె అలా షరతులతో ఆ నాడు తండ్రి ఇచ్చి ఉండకపోతే ఈ రోజు తనిలా ఉండేవాడు కాదు. తాగుడు మానే వాడు కాదు. బరిణెలో ఏముందో చూడాలంటే శంకుస్థాపన తప్పనిసరి. ఆ దశ వరకు రావాలంటే ముందు తన అలవాటు మానుకోవాలి. డబ్బు కూడబెట్టాలి. తను తిరిగి మనిషై నిలబడటానికి ఇంత కథ వుంది. తండ్రి ప్రణాళిక వెనుక ఎంత ముందు చూపు...!

తెల్లారిపోయింది.

దయానిధి నిద్రపోయిన జాడ లేదు. కళ్లు ఎరుపెక్కి ఉన్నాయి.

సుముహూర్తం ఉదయం 9.15 నిమిషాలకి...

ముఖ్యులైనవాళ్లని అంతకు ముందు రోజే ఆహ్వానించాడు దయానిధి.

ఈశాన్యమూల స్థలం...

పంతులు గారు కార్యక్రమం ప్రారంభించి ఏదో కావాలన్నారు.

మూడో పొట్లం విప్పాడు దయానిధి.

దాన్ని తీసికొని కళ్లకద్దుకొన్నాడు తండ్రి ఇచ్చిన ఆస్తిగా.

"దానితో పాటు మిగతావాటినీ నేను చెప్పినప్పుడు శంకుస్థాపన కోసం తీసిన ఆ గుంటలో వేయి..." అన్నారు పంతులుగారు.

దయానిధి అలాగే ఆ 'రాగిడబ్బు'ను అందులో వేశాడు, "తండ్రీ! నిన్ను దలంచి..." అనుకొంటూ.